దివ్యాంగుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- 1203 మందికి ఉపకరణాల పంపిణీ
- ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి



కమలాపురం : దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సెకిల్స్ అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : దివ్యాంగుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక బాలయోగి గురుకుల పాఠశాలలో వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో సామాజిక అధికార శివిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నియోజకవర్గంలోని 1203 మంది దివ్యాంగులకు రూ.1.20 కోట్ల విలువ చేసే బ్యాటరీ ట్రైసైకిల్స్, చెవిటి యంత్రాలు, కర్రలు తదితర ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల నుంచి వచ్చిన అర్జీలను ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ద్వారా కేంద్ర మంత్రి నారాయణస్వామి దృష్టికి తీసుకెళ్లి ఇంత మందికి ఉపకరణాలు మంజూరు చేశామన్నారు. అలాగే ఎంపీ తన నిధుల నుంచి రూ.89 లక్షలు ఈ పథకానికి జోడించారన్నారు. జిల్లా వ్యాప్తంగా 42 క్యాంపులు నిర్వహించి అర్హులను గుర్తించామన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, వారందరికీ ఉపకరణాలు ఇస్తామన్నారు. ఇపుడు దరఖాస్తు చేసుకున్న వారికి జగనన్న జన్మదినోత్సవం రోజున పంపిణీ చేస్తామన్నారు. దివ్యాంగులతోపాటు వితంతువులు, వృద్ధులకు ప్రతి నెల 1వ తేదీనే ఠంఛన్‌గా ఇంటికెళ్లి పింఛన్ పంపిణీ చేస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. త్వరలో వచ్చే ఎన్నికల్లో దివ్యాంగులందరూ జగనన్నకు తోడు, నీడ, అండగా, బాసటగా నిలవాలన్నారు. రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా జగనన్న సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. దివ్యాంగులు ఇబ్బందులు పడకూడదని ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించి ట్రై సైకిల్స్ తదితర ఉపకరణాలు పంపిణీ చేశారన్నారు. ఆర్‌డీఓ మధుసూదన్ మాట్లాడుతూ దివ్యాంగులకు ఇన్ని రకాల ఉపకరణాలు పంపిణీ చేయడం హర్షణీయం అన్నారు. ఎస్ఎస్ఏ పీఓ అంబవరం ప్రభాకర్‌రెడ్డి, డ్వామా పీడీ యదుభూషణ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కేవలం నామమాత్రంగానే ఉపకరణాలు పంపిణీ చేసేవారని, ప్రస్తుతం వేల మందికి కోట్ల రుపాయలు వెచ్చించి ఇలాంటి ఉపకరణాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ గండిభాస్కర్, వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహారెడ్డి, ఎంపీడీఓ జ్యోతి, తహసీల్దార్ సరస్వతి, ప్రిన్సిపల్ తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.



యర్రగుంట్ల : విద్యార్థులకు ఉపకరణాలు అందజేస్తున్న ఎంఈఓ శివప్రసాద్

భవిత కేంద్రం వరం

యర్రగుంట్ల : భవిత కేంద్రం అనేది దివ్యాంగులకు వరం లాంటిదని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని సెకండ్ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రంలో ఉన్న పిల్లలకు ఉపకరణాలు, వివిధ రకాలైన అలవెన్సులు, సమగ్ర శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రభుత్వం అందించిన ఉపకరణాలను దివ్యాంగులకు పంపిణీ చేశారు. తర్వాత విద్యార్థులకు సమ్మిళిత విద్య సమన్వయకర్త కేశవరెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయుడు రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేగవంతంగా పనులు

కమలాపురం : మునిసిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు, అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మునిసిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్, రోడ్లు, రోడ్డు విస్తరణ, డివైడర్, సుందరీకరణ తదితర పనులపై సమీక్షించారు. సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులతో సమీక్షించారు. పనులు ఎప్పటిలోపు పూర్తి చేస్తారని ఆరా తీశారు. అన్ని పనులు నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో చేపట్టాలన్నారు. ఇప్పటికే పట్టణంలో పాలిటెక్నిక్ కళాశాల, 30 పడకల ఆసుపత్రి, డ్రైనేజ్ కాలువల తదితరాలు పూర్తి చేశామన్నారు. ముఖ్యంగా ఆర్‌టీబీ, మున్సిపల్ కార్యాలయ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఖాజీపేట ప్రధాన రహదారిలో ఉన్న వంతెన నిర్మాణ పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మార్పూరి మేరి, వైస్ చైర్మన్లు మహ్మద్ సాధిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, గంగాధర్‌రెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, గఫార్, ఇర్ఫాన్, గౌస్‌మోహీన్, గౌస్‌మున్నా, కౌన్సిలర్లు రాజారెడ్డి, సుగంధి, గురుదీపిక, నాగమణి, పోలయ్య, కమిషనర్ రాముడు, పబ్లిక్ హెల్త్ ఈఈ చెన్నకేశవరెడ్డి, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ఇంటింటా వెలుగు

పెద్దముడియం : రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంట్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని దిగువ కల్వటాల గ్రామంలో అధికారులతో కలిసి ఆయన శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మొదట గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన డీకేటీ భూముల పట్టాలను అర్హులైన 36 మంది లబ్ధిదారుల ఇంటి దగ్గరకు వెళ్లి అందజేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి పథకాల వర్తింపు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధి పొందిన పథకాలకు సంబంధించి బుక్‌లెట్‌ను అందజేసి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల, మత, ప్రాంతం పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా పథకాలను లబ్ధిదారుల గడప వద్దకే అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పథకాల కోసం జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదని అన్నారు. ఇంకా అర్హత ఉండి ఎవరికైనా పథకాల అందకపోతే సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే గడప వద్దకే వచ్చి వలంటీర్లు పథకాలు అందజేస్తారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చవ్వా క్రిష్ణారెడ్డి, గ్యాస్ శివారెడ్డి, శేఖర్‌రెడ్డి, క్రిష్ణయ్య, తలారి మహేష్, పుల్లయ్య, సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, భరత్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

కొండాపురం : మండల పరిధిలోని వెంకయ్య కాలువ గ్రామంలో టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి గువ్వల వెంకటరమణ అలియాస్ సీతయ్య, గువ్వలరాజు, గంజి శ్రీరాములు, గంజి లక్ష్మినారాయణలతో పాటు 26 కుటుంబాలు శనివారం చేరారు. వారికి జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం మండలంలోని ముచ్చుమర్రి గ్రామంలో రెండు పెళ్లి బస్సులు ఢీకొన్న ఘటనలో మృతి చెందిన నాగసుబ్బారెడ్డి ఇంటికి వెళ్లి మృతదేహానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింతరాజారెడ్డి, మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, శివ, రాము, చింతా నవజ్యోత్‌రెడ్డి, ఉప మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, తిమ్మాపురం శేఖర్, అల్లం సత్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంచుకోవాలి

పెండ్లిమర్రి : విద్యార్థి దశ నుంచి శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఎంఈఓ సుజాత అన్నారు. పెండ్లిమర్రి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం మండల స్థాయి సైన్స్ ఫేర్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రథమ స్థానం సాధించిన 3 నమూనాలను జిల్లా స్థాయికి పంపించామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కళావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నూరు : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9,10 చదువుతున్న విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ కార్యక్రమం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల విద్యాధికారి గంగిరెడ్డి, న్యాయ నిర్ణేతలుగా గ్లోబల్ ఇంజినీరింగ్ కాలేజీ నుంచి డాక్టర్ కే విజయ్, ప్రిన్సిపల్ డాక్టర్ ఫరూక్, వైస్ ప్రిన్సిపల్ అన్వర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ2 సునీత, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జమ్మలమడుగు : సైన్స్‌ఫేర్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొత్త ఆలోచనలు రేకెత్తించేది సైన్స్

జమ్మలమడుగు : విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను బయటికి తీయించి, కొత్త ఆలోచనలు రేకెత్తించేది సైన్సు అని ఎంఈఓ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల స్థాయి సైన్సు ఫేర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి పోటీలలో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని మరింత ప్రోత్సహించే విధంగా ఉపాధ్యాయులు సహకరించాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల స్థాయి పోటీలలో పాల్గొనేందుకు ఎంపిక చేయడానికి ముగ్గురు ఉపాధ్యాయులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు గుండె జబ్బుల వైద్య నిపుణుల రాక

పులివెందుల : స్థానిక భాకరాపురంలోని దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)కు ఆదివారం కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి వస్తారు. ఆయన మధ్యాహ్నం నుంచి గుండె జబ్బుల సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నంబర్లకు సంప్రదించాలని వివరించారు.

తిరుమలకు పాదయాత్ర



తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న పెద్దజూటూరు వాసులు

వేముల : మండలంలోని పెద్దజూటూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకట్రామిరెడ్డిల ఆధ్వర్యంలో 100 మందికి పైగా శనివారం తెల్లవారుజామున తిరుమలకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6వ సారి తిరుమలకు పాదయాత్రగా వెళుతున్నామని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ ఈ పాదయాత్ర చేపట్టామన్నారు. 5 రోజుల పాటు పాదయాత్రగా వెళ్లి తిరుమలకు చేరుకుంటామన్నారు. అక్కడ తిరుమలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024లో రెండవ సారి ముఖ్యమంత్రి కావాలని స్వామివారిని వేడుకుంటామన్నారు.

వీరపునాయునిపల్లె : వేంపల్లె, యర్రగుంట్ల ప్రధాన రహదారిలో సంగాలపల్లె గ్రామం వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ సప్తగిరి లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయం ఆధ్వర్యంలో శనివారం 22వ పాదయాత్ర ప్రారంభమైంది. గత 21 ఏళ్లుగా పాదయాత్ర కొనసాగించడం జరుగుతోంది. వెంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఆంజనేయస్వామి, శివాలయంలో మాల ధరించిన భక్తులు ఇరుముడి కట్టించుకొని పాదయాత్రగా తరలి వెళ్లారు. వారికి భోజన వసతితోపాటు రాత్రి సమయాల్లో బస చేసేందుకు సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

హైలెవెల్ బ్రిడ్జిని పూర్తి చేయండి

వేంపల్లె : పాపాఘ్ని నదిలో హైలెవెల్ బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శనివారం ఆయన హైలెవెల్ బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాపాఘ్ని నదిలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద రూ.35 కోట్ల వ్యయంతో హైదరాబాద్‌కు చెందిన ఆర్ఎస్‌వీ కంపెనీ హైలెవెల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 65 శాతం పనులు పూర్తయ్యాయని.. వచ్చే ఏడాది 2024 మార్చిలోగా మొత్తం పూర్తవుతాయన్నారు. ఈ హైలెవెల్ బ్రిడ్జి పూర్తయితే నది అవతల ఉన్న అలిరెడ్డిపల్లె, తువ్వపల్లె, ఎగువ తువ్వపల్లె గ్రామాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. అలాగే మండలంలోని నందిపల్లె గ్రామంలో ఉన్న సచివాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పీఆర్ డీఈలు సుధాకర్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, ఏఈలు దినేష్‌రెడ్డి, శ్రీనివాసులు, ఆర్ఎస్‌వీ కంపెనీ మేనేజర్ మహేష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



పాపాఘ్ని నదిలో హైలెవెల్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర పంటలు

వల్లూరు : ప్రకృతి వ్యవసాయం ద్వారా ఎలాంటి రసాయనాలు లేకుండా ఆరోగ్యకరమైన పంటలు పండించవచ్చని వెలుగు సీసీ రామక్రిష్ణ తెలిపారు. శనివారం మండల పరిధిలోని పెద్దపుత్త, తోళ్లగంగన్నపల్లె గ్రామాల్లో రైతు లోకేశ్వర్‌రెడ్డి చీనీ తోటలో అంతర పంటలుగా సాగు చేసిన వంగ, బెండ, గోవాకు, మిరప, టమాట, బంతి తదితర పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా 15 రోజులు మొదలుకొని 365 రోజులు ఆదాయం పొందే పంటలు సాగు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరంతర లాభాలు

వీరపునాయునిపల్లె : ప్రకృతి వ్యవసాయంతో నిరంతరం లాభాలు పొందచ్చని మండల సమాఖ్య ప్రాజెక్టు అధికారి భాగ్యమ్మ అన్నారు. శనివారం మండలంలోని అనిమెల గ్రామంలో పలువురు రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ, మండల సమాఖ్య సభ్యులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పలు రకాల పంటలు సాగు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీపీఎం వసంతకుమారి, మండల సమాఖ్య అధ్యక్షురాలు అర్చన, సీసీలు, రైతులు పాల్గొన్నారు.



వల్లూరు : చీనీ తోటలో అంతర పంటలను పరిశీలిస్తున్న వెలుగు సిబ్బంది

చెన్నూరు : క్రిమి సంహారక వ్యవసాయం కంటే ప్రకృతి వ్యవసాయం మిన్న అని ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బంది పీఆర్‌పీ మేరీ తెలిపారు. మండలంలోని బయనపల్లి గ్రామం మహిళా సంఘాల ఆధ్వర్యంలో క్రిమి సంహారక మందులు లేని ప్రకృతి వ్యవసాయం ఏ విధంగా చేయాలి, దీని ద్వారా ఎలాంటి లాభాలు ఉంటాయి, రైతులు పంటలకు సంబంధించిన ఏ పద్ధతులు అవలంబించాలి వంటి విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి వెంకటయ్య, అగ్రికల్చర్ అధికారిణి శ్రీదేవి, ఏపీఎం గంగాధర్, మండల సమాఖ్య ఓబీలు శివనాగలక్ష్మీ, కమలమ్మ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మిద్దాం

వేంపల్లె : ఇడుపులపాయ ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మిద్దామని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. శనివారం జాతీయ సేవా సమితి విభాగాల కార్యకర్తలు, ప్రోగ్రాం ఆఫీసర్లు, వలంటీర్లచే ప్లాస్టిక్‌ను తీసివేసే కార్యక్రమానికి నాంది పలకాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపస్‌ను తల్లిదండ్రులు సందర్శించినప్పుడు ఆవరణలో వారికి ప్లాస్టిక్ కనిపించకపోతే, సమాజంలో ప్లాస్టిక్ వాడకం తగ్గించాలనే ఆలోచన వారి మనసులో కలిగించవచ్చునన్నారు. అనంతరం క్యాంపస్‌లోని ప్రాంతాలలో ఉన్న ప్లాస్టిక్ కవర్లను వలంటీర్లు తీసి వేయించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో ఒక కనువిప్పు కలుగుతుందన్నారు. ప్లాస్టిక్‌ను దూరం చేయడం వల్ల కాలుష్యం తగ్గి ఎటువంటి జబ్బులు రాకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రమేష్, రత్నకుమారి, విశ్వనాథరెడ్డి, రామసుబ్బయ్య, అనూష రాజ్, మహమ్మద్ జిలాని, అమరేంద్ర కుమార్ సండ్ర, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ప్లాస్టిక్‌ను తీసి వేస్తున్న విద్యార్థులు

పశువైద్య వాహనాలు అందుబాటులో ఉండాలి

పెండ్లిమర్రి : వైఎస్సార్ సంచార పశు వైద్యశాల వాహనాలు రైతులకు అందుబాటులో ఉండాలని సంచార పశువైద్యశాల రాష్ట్ర కార్యదర్శి కలీం అన్నారు. పెండ్లిమర్రిలో శనివారం పశువైద్యశాల వాహనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1962 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసిన వెంటనే అందుబాటులో ఉండి సకాలంలో పశువులకు వైద్య సేవలు అందించాలన్నారు. ప్రతి నిత్యం వాహనాలు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం వాహనాల పనితీరు, సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ అనిల్‌కుమార్, పశువైద్యులు వెంకటేశ్వరరెడ్డి, నాగేంద్రరెడ్డి పాల్గొన్నారు.



పశువైద్యశాల వాహనాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి కలీం

వృద్ధులకు దుస్తుల పంపిణీ

కలసపాడు : మండలంలోని చెన్నారెడ్డిపల్లెలో ఆర్సీఎం చర్చి విచారణ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 70 మంది వృద్ధులకు పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, చిత్తాతోమాస్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సంస్థ ప్రతినిధులు జి.శ్రీకాంత్‌రెడ్డి, ఎల్.ప్రసాద్‌రెడ్డి శనివారం ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఎఫ్‌సీఎన్ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమలు చేస్తున్నామని, వాటిలో భాగంగా పండుగ సమయాలలో వృద్ధులకు కొంత చేయూతనివ్వాలనే ఉద్దేశంతో ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. దుస్తులు పంపిణీ చేసినందుకు విచారణ గురువులు రెవ.ఫాదర్ జి.చిన్నప్ప, విచారణలోని గ్రామా ల నుంచి వచ్చిన పెద్దలు, వృద్ధులు సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యుత్ సంస్థల్లో ఖాళీలు భర్తీ చేయాలి

ఎర్రగుంట్ల : విద్యుత్ సంస్థలైన ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కో, ఏపీ డిస్కంలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం రాత్రి స్థానిక ఎంవీఆర్ ఆర్టీపీపీలో సెంట్రల్ బాడి కమిటీ సమావేశం అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.సునీల్ దత్తు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్, ఫైనాన్స్ సెక్రటరీ సత్యనారాయణ, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ ప్రతినిధి సునీల్ దత్తు

ప్రయాణికులకు మరిన్ని సేవలు

జమ్మలమడుగు : ఆర్టీసీ ద్వారా ప్రయాణికులను సురక్షితంగా గమ్యాలను చేర్చడంతోపాటు మరిన్ని సేవలను అందించడం జరుగుతుందని డిపో మేనేజర్ ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు-తాడిపత్రి రహదారిలో తిరిగే వాహనాలలో ప్రయాణించే ప్రయాణికులకు డిప్ ద్వారా బహుమతి ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ఆర్టీసీ వాహనాలలో ప్రయాణించేందుకు లాటరీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ లాటరీ మొదటి బహుమతి చిన్న కొమెర్లకు చెందిన పెద్ద గుర్విరెడ్డి, రెండో బహుమతి జమ్మలమడుగుకు చెందిన గురు పుష్ప, మూడో బహుమతి ప్రసాద్ బాబులు గెలుచుకున్నట్లు పేర్కొన్నారు. వారికి ఫోన్ చేసి పిలిపించి బహుమతులను ప్రదానం చేశారు.



డిప్ తీస్తున్న ప్రయాణికులు

నేడు కిక్‌బాక్సింగ్ పోటీలు

బద్వేలు అర్బన్ : బద్వేలులోని ఏవీఆర్ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ (వాకో) ఆధ్వర్యంలో అంతర్ జిల్లా కిక్‌బాక్సింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ జె.వెంకటసుబ్బయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఈ పోటీలను ఆర్డీఓ ఆకులవెంకటరమణ, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళరాజగోపాల్‌రెడ్డి తదితరులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

300 బస్తాల సిమెంటు వితరణ

చెన్నూరు : మండలంలోని దౌలాతాపురం (షుగర్ ఫ్యాక్టరీ) గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ సీతారామ ఆలయానికి కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి తనయుడు చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ సభ్యుడు పోచంరెడ్డి నరేన్ రామాంజులరెడ్డి 300 బస్తాల సిమెంటు వితరణగా అందించారు. ఈ విషయాన్ని షుగర్ ఫ్యాక్టరీ వైఎస్ఆర్‌సీపీ నాయకులు నాగినేని వెంకటరమణ, సొరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కరుణాకర్, మహేష్‌రెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు.



హుండీ ఆదాయం లెక్కింపు

చెన్నూరు : మండలంలోని శివాలపల్లె గ్రామం సమీపంలో వెలసిన శ్రీ కాశీ విశ్వనాథస్వామి ఆలయానికి కార్తీక మాసోత్సవాల సందర్భంగా వచ్చిన హుండీ ఆ ఆదాయాన్ని శనివారం చైర్మన్ శివారెడ్డి, శ్రీనివాసులు ఆధ్వర్యంలో లెక్కించారు. మొత్తం రూ.1,09,600 వచ్చినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముమ్మడి సుదర్శన్ రెడ్డి, ఇందిరెడ్డి శివారెడ్డి, పోలు రామచంద్రారెడ్డి, ఆర్‌సీ కొండారెడ్డి, పెద్ద పుల్లయ్య, ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం

పులివెందుల టౌన్ : పులివెందుల పట్టణ పరిధిలోని వీరనారాయణస్వామి అంధుల ఆశ్రమంలో శనివారం ఆశ్రమ వాసులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జైలు వార్డెన్ దివంగత ఆలూరు గంగులప్ప 16వ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి ఆలూరు తులశమ్మ, కుమారుడు నరసింహులు, కోడలు ఉమ, కుటుంబ సభ్యులు కలిసి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

క్లుప్తంగా

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



సుమంత్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి

జమ్మలమడుగు : పట్టణంలోని రామిరెడ్డిపల్లె రహదారిలో ఉన్న జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు చెందిన కె.సుమంత్ పోల్‌వాల్ట్ పోటీలకు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక పాఠశాల ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 13వ తేదీ గుంటూరు జిల్లా నర్సరావుపేట నగరంలోని డీఎస్ఏ ఆటస్థలంలో ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో కె.సుమంత్ పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ సాధించినట్లు వివరించారు. అలాగే రాష్ట్ర జట్టు తరపున జాతీయ స్థాయిలో ఆడేందుకు ఎంపిక కావడం పట్ల తమ పాఠశాలకు గౌరవం మరింత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పీఈడీ రవిశేఖర, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లింగాల విద్యార్థిని ప్రతిభ



విద్యార్థిని లక్ష్మీదేవితో ప్రిన్సిపల్, పీఈటీలు

లింగాల : నరసరావుపేటలో ఈ నెల 12వ తేదీ నుంచి 14 వరకు జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్–19 రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోల్‌వాల్ట్ గేమ్స్ పోటీలలో లింగాల ప్రతిభ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని ఆర్.లక్ష్మీదేవి ప్రతిభ చూపి ద్వితీయ స్థానంలో నిలిచింది. తమ కళాశాల విద్యార్థిని ప్రతిభ చూపడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ తులశమ్మ, పీఈటీలు సునీత, నిఖిల హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

ఆర్థిక సాయం



బాలుడికి నగదు అందజేస్తున్న హృషి కేశవరెడ్డి

జమ్మలమడుగు : కుష్టు వ్యాధితో బాధపడుతున్న బాలుడు గిరికి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు వలంబాయి హృషికేశవరెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో బీసీ కాలనీకి చెందిన బాలుడు గిరి తనకు కుష్టువ్యాధి ఉందని పెన్షన్ కోసం దరఖాస్తులు చేసినా తిరస్కరించినట్లు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డిలకు వివరించినట్లు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యేల ఆదేశాల మేరకు ఈ బాలుడికి ప్రతి నెల మూడు వేల రూపాయల పెన్షన్ తన సొంత డబ్బులతో ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పెన్షన్ మంజూరయ్యే వరకు తాను ఆర్థిక సాయం చేస్తానని వివరించారు.

రేపు వీడియో కాన్ఫరెన్స్

లింగాల : మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సురేంద్రనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వీడియోకాన్ఫరెన్స్‌కు ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలన్నారు.

నేడు రాములవారి అక్షింతలు పంపిణీ

పోరుమామిళ్ల : అయోధ్య నుంచి వచ్చిన రాములవారి అక్షింతలు ఆదివారం భక్తులకు పంపిణీ చేస్తామని వీహెచ్‌పీ కార్యకర్తలు నాగేంద్రప్రసాద్, సుమంత్‌రెడ్డి తెలిపారు. మల్లకతువ దగ్గర ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానంలో పంపిణీ చేస్తామని వారు పేర్కొన్నారు. అక్షింతలు స్వీకరించేందుకు పట్టణంలోని ప్రతివీధి నుంచి ఇద్దరు, మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఐదుగురు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలరంగయ్య, రామకృష్ణారెడ్డి, చెన్నయ్య, శ్రీనివాసులరెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళన

సాక్షి, నెట్‌వర్క్ : తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న ఆందోళన కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా పులివెందుల క్లస్టర్ పరిధిలోని పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు నియోజకవర్గాల్లోనూ ఈ కార్యక్రమం నిర్వహించారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించి, వేతనాలు పెంచాలన్నారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు సమ్మె కొనసాగిస్తామని వారు తెలిపారు. వారికి మద్దతుగా సీఐటీయూ, ఏఐటీయూసీ తదితర యూనియన్‌ల నాయకులు పాల్గొన్నారు.